**SAS GOVERNMENT DEGREE COLLEE, NARAYANAPURAM**

# Departmental level extension activities for the academic year 2019-20

## DEPARTMENT OF PHYSICS

Title of the activity: "Science day celebration"
Date : 28.02.2020

Name of the Resource person: Mr M RAM BABU, IN-CHARGE PRINCIPAL

No.of lecturers participated: ALL

No.of students participated: 50

**Brief report on the activity:**

The Department of Physics Organised a programme in SAS Government Degree college, Narayanapuram on 28.02.2020. The main objective of this programme is to develop in students thinking power towards the Physical science world.

To enhance the student thinking power and ability to learn the science, remove the fear of science subjects, science experiments, Experimental orientation, hands on experience and to gain the science knowledge towards the physics subject for school children's and Intermediate students.

s GDC-Narayanapura...
28-02-2020.

# ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం



నారాయణపురం డిగ్రీ కళాశాలలో సీవీ రామన్‌కు నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు

**నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** స్థానిక అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు ఎం.రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల సృజన్మాకతకు వెలికి తీసి వారి నైపుణ్యానికి మెరగులు పెడితే వారు భావి భారత శాస్త్రవేత్తలవుతారన్నారు. విద్యార్థి దశ నుంచే సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, భౌతిక శాస్త్రంలో రామన్ ఎఫెక్ట్‌కు నోబెల్ పురస్కారం వచ్చిందన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శాంతి స్వరూపరాణి, సుజనా వెస్లీ, రాధాకృష్ణ, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**కైకరం, నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** కైకరం, నారాయణపురం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, షేక్ నాగూర్ మీరా సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**భీమడోలు, న్యూస్‌టుడే:** విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వైద్యుడు కాట్రగడ్డ సురేంద్రనాథ్ బెనర్జీ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకుని భీమడోలులోని శ్రీచైతన్య స్కూలులో విద్యార్థులతో సైన్సు ప్రయోగ నమూనాల ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన వైద్యుడు సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వర కళాశాల బోటనీ లెక్చరర్ టి.రాజేష్‌బాబు, చైతన్య స్కూలు ప్రిన్సిపల్ డి.సోహిని తదితరులు పాల్గొన్నారు.

**భీమడోలు, న్యూస్‌టుడే:** విద్యార్థులు తరగతి గదిలో విన్న పాఠ్యాంశాలను ప్రయోగపూర్వకంగా అవగాహన చేసుకోవాలని, దాని ద్వారా వారిలో సృజనాత్మకత, శాస్త్ర విజ్ఞానం పెంపొందుతాయని మానస పాఠశాల ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్రకుమార్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకుని స్థానిక పాఠశాలలో ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేశారు.

**పూళ్ల(భీమడోలు), న్యూస్‌టుడే:** పూళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని ఎస్.బి.టి.సుందరి, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు యండా రవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీచైతన్య పాఠశాలలో సైన్సు ప్రయోగ నమూనాల ప్రదర్శన


ఈనాడు
పశ్చిమ గోదావరి
శనివారం 29 ఫిబ్రవరి 2020 16 పేజీలు